# రమణమ్మ కథ

రచన: శ్రీ ఆడారి వెంకటరమణ

రమణమ్మంటే ఇరవయ్యేళ్ళ క్రితమున్న మాట. బి.ఏ. రెండవ సంవత్సరం నాతో కలిసి చదువుతోంది.

రమణమ్మంటే నాకు ప్రత్యేకమయిన అభిమానం వుంది దానికి కారణం ఆమె అందమే అంటే అది నూటికి నూరుపాళ్ళూ రైటే.

రమణమ్మకు కళాకారులంటే యిష్టం, ముఖ్యంగా రచయితలంటే. ఆమె అభిరుచులకు అనుగుణంగా నేనుండబట్టే నేనంటే ఆమె కిష్టం.

ఈ మాట నేను ఊహించి చెప్పడం లేదు. ఆమె మాటల్లో ఒకసారంది. అప్పట్నుండీ రమణమ్మ మరీ అందంగా కనిపించేది నాకు.

ఆమె అందంగా కనిపించడం మొదలెట్టేసరికి నాలోని 'ప్రేమికుడు' హృదయం విప్పేశాడు.

అంటే "నిన్ను తప్ప ఎవ్వరినీ పెళ్ళి చేసుకోను. నువ్వు లేకపోతే నా జీవితం దుర్భరం.' అని తేల్చి మొహాంమీద చెప్పేశాడు.

ఆమె కూడా వంతపాట పాడింది, "నేనూ అంతే" నంటూ. ఇక మాకు అడ్డేముంది? 'జగమంతా ప్రేమమయం' అంటూ గీతాలు పాడుకున్నాం.

సినిమా హాళ్లల్లో, సముద్రపు టొడ్డుల్లో, హోటళ్లల్లో, లాడ్జీల్లో మా ప్రేమను గుంటూరు చేంతాడులా సాగదీసి పెంచుకున్నాం.

ఫలితంగా కాలేజి గోడలమీద, కొన్ని చవుకబారు పత్రికల్లోనూ సహృదయులయిన ఫ్రెండ్స మూలంగా ధింత నాట్యమాడాం.

ప్రేమావేశంలో పెరిగిన ప్రణయావేశంలో ముందు చూపు లేక చేసిన కొన్ని పనుల మూలంగా రమణమ్మ గర్భవతయింది.

ఒకరోజు రహస్యంగా ఆ విషయాన్ని నాతో ఏకరువు పెట్టింది రమణమ్మ. అవకాశం వుంది కాబట్టి టాబ్లెట్స్‌తో పని జరిగింది.

ఈ టాబ్లెట్స్ అవసరం కుతరామా రమణమ్మ ఒప్పుకోలేదు. ఇంట్లో వాళ్ళతో చెప్పి పెళ్ళి కానిచేద్దాం అంది.

పెళ్ళి సంగతి కుతరామా నా కిష్టం లేదు. ప్రాణస్నేహితుడు చెప్పిన కొన్ని రహస్యాల మూలంగా.

రమణమ్మకు నేనే కాదట - నాలాంటి డబ్బున్న వాళ్ళతో నలుగురి 'అనుభవం' ఉందట.

రమణమ్మంటే నాలో అసహ్యం పేరుకోడం మొదలెట్టింది. రమణమ్మ మాత్రం నన్నంటిపెట్టుకొని తిరగడం మొదలెట్టింది.

ఉత్తర దక్షిణ ధ్రువాలెప్పుడూ కలవుగా. ఆ విషయం రమణమ్మ తెలివైందిగాబట్టి ఇట్టే గ్రహించింది.

గ్రహించిన తరువాత నాతో మాటలు తగ్గించింది. నాయుడితో మాటలు పెంచింది.

నాయుడు నా బాల్య మిత్రుడు. అతనితో ఓసారి వీలు చూసుకొని రమణమ్మ సంగతి కదిపి చూశాను.

నాయుడు నా విషయం 'జెలసీ'గా ఊహించుకొని చీదరించుకున్నాడు. నిజం నిలకడమీద తెలుస్తుంది లెమ్మన్నాను.

నాయుడు రమణమ్మల ప్రణయం తారాస్థాయి నందుకొంది. రమణమ్మంటే నాలో అసహ్యం ప్రేరేగింది.

అర్ధాంతరంగా ఓ రాత్రి పూట మా యింటికొచ్చాడు నాయుడు. ఉదయంనుంచీ రమణమ్మ కన్పించలేదని.

'ఊళ్లో మగపురుషు లందరూ వున్నారా' అన్నాను. లెక్క చూసి చివరకు 'మస్తాన్ లేడు' అన్నాడు నాయుడు.

'ఇంకేం వాడితో ఎగిరి పోయుంటుంది' అన్నాను. నాయుడు విషాదంగా మొహంపెట్టి ఇంటికి పోయాడు.

ఇలా ఆగిపోయిన 'కథ' మొన్నటి మస్తాన్ మాటలతో ముగిసింది. మస్తాన్‌తో లేచిపోయిన రమణమ్మ ఇద్దర్ని కన్నది.

ఇద్దరు పిల్లలూ ఆ ఊళ్లోని మరో యిద్దరు మగో ఇద్దరి పోలికలంట. ఆశను చంపుకుని మస్తాన్ ఎలాగో జీవిస్తున్నాట్ట రమణమ్మతో.

అటు మొన్నను ఆ వూరు కొత్తగా ఓ లెక్చరరొచ్చాడట. ఆ లెక్చరరు ప్రముఖ రచయితట.

మూడో రోజు ఇంట్లో రమణమ్మ కన్పించలేదట. కాలేజీకెళ్ళి చూసాడట మస్తాన్. ఆ కొత్త లెక్చరరూ లేడట

ఇలా రమణమ్మలాంటి వ్యక్తులు జీవిత సాగరంలో ఎందుకు గంగ వెర్రులెత్తుతాయి? 'శీలం' పుస్తకాలు సమాధానం చెప్పాయి నాకు రమణమ్మ మీద జాలి కలిగింది.